క్లుప్తంగా

కళాశాల తనిఖీ చేసిన డీఐఈవో

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని సహకార జూనియర్ కళాశాలను బుధవారం డీఐఈఓ పరశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, రిజిస్టర్లను పరిశీలించారు. వసతులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధ్యాపకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రిన్సిపాల్ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

లోకేశ్వరం: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి గణేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో ప్రారంభించి మాట్లాడా రు. పీఏసీఎస్ సీఈవో చిన్నయ్య, నాగారావు, నారాయణ్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ఓటుపై అవగాహన ర్యాలీ


అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

సోన్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛందంగా ఓటేద్దాం.. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీఓ ఖలీల్ హైమద్, ఏపీఓ మంజులారెడ్డి, ఏపీఎం గంగామణి, సుధాకర్, శరత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ

నిర్మల్‌టౌన్: ఈనెల 3 నుంచి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి బుధవారం నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ చుట్టుపక్కల 100 మీటర్ల వరకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణ సీఐ పురుషోత్తం, రూరల్ సీఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

భీమన్న దేవుడి ఊరేగింపు

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ కాలనీ భీమన్న దేవుడి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఇంటింటా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు దేవుని గజాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. గురువారం గంగస్నానం, శుక్రవారం జాతర ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు.

భీమ్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న ఆదివాసీలు

ఖానాపూర్: పట్టణంలోని పంచముఖి హనుమాన్ చౌరస్తా వద్ద బుధవారం ఆదివాసీ రాజ్ గోండ్ సంఘం ఆధ్వర్యంలో కుమురం భీమ్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంకుశ్‌రావు, పెందూర్ మాధవ్, మడావి లింగు, నంది రామయ్య, మోహన్, ఆనంద్‌రావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

సోన్: మండలకేంద్రంతోపాటు గంజాల్ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు కూతురు మాధురి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

ముథోల్: పోలింగ్ కేంద్రాల్లో వసతులపై దృష్టి సారించాలని ఎంపీడీవో సురేశ్‌బాబు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, నీటి, మరుగుదొడ్ల, ర్యాంపుల వసతులను ఏర్పాట్లు పరిశీలించి.. ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏపీవో శిరీష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ ఎస్టీవో కార్యాలయ పరిధిలోని పెన్షనర్లు గురువారం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్మల్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంసీ లింగన్న, హనుమంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫొటోతో పాటు కార్యాలయం విడుదల చేసిన ఐడీ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. పెన్షనర్ల సౌకార్యార్థం జిల్లా బాధ్యులు, యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

గుంతలు బాబోయ్.. గుంతలు

- అధ్వానంగా బీరవెల్లి–లోలం బీటీ రోడ్డు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరమ్మతులు చేపట్టని అధికారులు


తారు లేచిపోయి కంకర తేలిన రహదారి

సారంగపూర్: ప్రమాదకరంగా మారిన గుంతల రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు జంకుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు. సారంగపూర్ మండలంలోని బీరవెల్లి నుంచి దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామాల మధ్య ఉన్న నాలుగున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. ఏడేళ్ల కిందట లోలం–బీరవెల్లి గ్రామాల గుండా భైంసా ప్రధాన రహదారిని కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈరహదారిపై నిత్యం దిలావర్‌పూర్, సారంగాపూర్ మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి ఆదివారం మండలంలోని అడెల్లి మహాపోచమ్మ వద్దకు వచ్చే భక్తులు సైతం వాహనాలతో ఈమార్గంలోనే గుండానే రాకపోకలు సాగిస్తుంటారు.

ఆయిల్‌పాం నర్సరీ ఇదే మార్గంలో ఉండడంతో మొక్కలు తీసుకెళ్లేందుకు వచ్చే రైతులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. పొలాలకు ఎరువులు తరలించే క్రమంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. వాహనాలు చెడిపోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు..

- సారంగపూర్, దిలావర్‌పూర్ మండలాల ప్రజలు ఎక్కువ శాతం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రోడ్డంతా పెద్దపెద్ద గుంతలు పడి తారు, కంకర తేలడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.
- మూడు నెలల కిందట వర్షంలో దిలావర్‌పూర్ మండలం బన్సపెల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు బైక్‌పై వెళ్తుండగా గుంతలు కన్పించక కింద పడటంతో గాయాలపాలయ్యారు.

కోతకు గురైన వంతెన..

బీరవెల్లి గ్రామ సమీపంలో వాగు వరద ఉధృతికి వంతెన కోతకు గురైంది. దీనికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినప్పటికీ భవిష్యత్తులో మళ్లీ వరదలు వస్తే పరిస్థితి పునరావృతమయ్యే అవకాశాలున్నాయి. అధికారులు, పాలకులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టి రహదారి బాగుచేయించాలని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

బీరవెల్లి– లోలం రోడ్డు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాం. ఎన్నికల తర్వాత నిధుల మంజూరుకు అవకాశం ఉంటుంది. నిధులు విడుదలవగానే మరమ్మతులు చేపడుతాం. అప్పటి వరకు తాత్కాలికంగా మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశిస్తాం.

– శరత్, పంచాయతీరాజ్, ఏఈ, సారంగపూర్

ఓటుహక్కును ధైర్యంగా వినియోగించుకోవాలి


స్వర్ణలో కవాతు నిర్వహిస్తున్న బలగాలు

సారంగపూర్: ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని స్వర్ణ గ్రామంలో స్థానిక పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన రహదారుల్లో కవాతు నిర్వహిస్తూ.. ప్రజల్లో ధైర్యం నింపారు. అనంతరం వాహనాల తనిఖీలు చేపట్టారు.

ముథోల్: మండలంలోని తరోడా గ్రామ సమీపంలో బుధవారం ఎస్సై సాయికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే అందుకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.

హిప్నెల్లి ఎక్స్‌రోడ్డు వద్ద..

తానూరు: సరిహద్దు ప్రాంతం కావడంతో మండలంలోని హిప్నెల్లి ఎక్స్‌రోడ్డు వద్ద బుధవారం ఎస్సై సందీప్ వాహనాల తనిఖీ నిర్వహించారు. అక్రమంగా మహామద్యం తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేపు విద్యాసాధన సర్వే పరీక్ష


శిక్షణలో పాల్గొన్న ఫీల్డ్ ఇన్విజిలేటర్లు

నిర్మల్‌రూరల్: అభ్యసన ఫలితాల మదింపు కోసం విద్యార్థులకు ఈనెల 3న నిర్వహించే విద్యా సాధన సర్వే పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ రవీందర్‌రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,045 ప్రభుత్వ, ప్రైవేటు, సంక్షేమ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 584 పాఠశాలలో తరగతికి 30మంది చొప్పున 3, 6, 9వ తరగతుల నుంచి మొత్తం14,001 మంది విద్యార్థులకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుంది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియాల్లో పరీక్ష ఉంటుంది. ఈ పరీక్ష కోసం 584 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, 59 మంది అదనపు ఫీల్డ్ ఇన్విజిలేటర్లు మొత్తం 643 మందిని ఎంపిక చేసి వారికి ఇటీవల శిక్షణ ఇచ్చారు. సర్వే పరీక్ష ఫలితాల ఆధారంగా జిల్లాలు, రాష్ట్రాల వారీగా ర్యాంకులను నిర్ణయిస్తారని డీఈవో పేర్కొన్నారు.

4న జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్

నిర్మల్‌రూరల్: జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లో ఎనిమిది నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ఈనెల 4న మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతికత అనే అంశంపై జిల్లాస్థాయి డ్రామా ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు డీఈఓ రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. ఇందులో ఉపఅంశాలుగా మిల్లెట్, నాణ్యమైన ఆహారం, ఆహార భద్రత, రోజువారి జీవితంలో ఆధునికత, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణలో పురోగతి, సమాజంలో మూఢనమ్మకాలు తదితర అంశాలుంటాయని పేర్కొన్నారు. స్టేజి ఏర్పాటుతో కలిసి డ్రామా 12 నిమిషాలు.. ప్రతి టీంలో డైరెక్టర్, స్క్రిప్టు రైటర్ కలిపి పది మందికి మించకూడదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 94400 69830 నంబర్‌లో సంప్రదించాలని వారు సూచించారు.

'నిర్మల్‌లో కాషాయజెండా ఎగరేద్దాం'


వడ్యాల్‌లో బీజేపీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: వచ్చే ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగరవేద్దామని బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి(కే) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. వడ్యాల్‌కు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు బీజేపీలో చేరారు. వారి వెంట భూపాల్‌రెడ్డి, చిన్నయ్య, గోవర్ధన్, రంజిత్, రాజు, అశోక్, రాజారెడ్డి, వేణుగౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని కూచన్‌పెల్లి, న్యూబొప్పారం గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సరికెల గంగన్న, మార గంగారెడ్డి, హరీశ్ రెడ్డి, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని కమల్‌కోట్, పొన్కల్, ఆదర్శనగర్, కొరిటికల్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున్ రెడ్డి, రాజారెడ్డి, బాపురెడ్డి, సాహెబ్‌రావ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మహేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బూత్ అధ్యక్షులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ బర్కుంట, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, మండల అధ్యక్షుడు అర్జున్ సింగ్, రాజు, రాము, రవీందర్, నవీన్ పాల్గొన్నారు.

'బీజేపీ గెలుపునకు కృషి చేయాలి'


మున్యాల్‌లో బీజేపీలో చేరిన వారితో రమేశ్

దస్తురాబాద్: బీజేపీ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని మున్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి సమితి మండలాధ్యక్షుడు సిరుప సంతోష్, ఆయన అనుచరులు 200 మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సాగర్, చుంచు వెంకన్న, రాజేశం, తిరుపతి, రాజేష్, రాజన్న తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని పలు కాలనీల్లో బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లోని పలు కుల సంఘాల నాయకులు బీజేపీలో చేరగా.. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎంసీ గంగాధర్, గట్ల నర్సయ్య, రాజేశ్వర్, రాజాగౌడ్, పరిమళ్, రవి, తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లండి

- ఏఐసీసీ సెక్రెటరీ విష్ణునాథన్


మాట్లాడుతున్న ఏఐసీసీ సెక్రెటరీ విష్ణునాథన్, పక్కన కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లి.. పార్టీ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ సెక్రెటరీ, తెలంగాణ జోనల్ ఇన్‌చార్జి విష్ణునాథన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జేకే ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ వార్‌రూం సభ్యులు అనూష, సాబీర్ బూత్‌స్థాయి నిర్వహణపై పార్టీ శ్రేణులకు ఎల్‌ఈడీ స్క్రీన్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విష్ణునాథన్‌తోపాటు ప్రకాష్‌రాథోడ్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా ఏర్పడుతుందని పేర్కొన్నారు. నెలరోజుల పాటు ఏఐసీసీ వార్‌రూం నుంచి జరిగే సమీక్ష సమావేశాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు.

నిరుపేదకు, భూస్వామికి మధ్య పోరాటం

నియోజకవర్గంలో రెండెకరాల భూమి ఉన్న నిరుపేదకు 200 ఎకరాల భూమి ఉన్న భూస్వామికి మధ్య పోటీ జరగనుందని కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు అన్నారు. తన తప్పులుంటే క్షమించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసిరావాలని కోరారు. ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తానని గతంలోనే చెప్పినట్లు గుర్తు చేశారు. ఖానాపూర్ ఇన్‌చార్జులు ప్రజ్ఞాంద్ కర్నే, పరిశీలకులు సత్తు మల్లేశ్, బోథ్ ఇన్‌చార్జి ధన్‌రాజ్, నాయకులు దయానంద్, షబ్బీర్ పాషా, చిన్నం సత్యం, నిమ్మల రమేష్, గంగనర్సయ్య, వాజిద్, సలీంఖాన్, జహీర్, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని మల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, చుంచు భూమన్న, నాగరాజు, రాజన్న, నాగన్న పాల్గొన్నారు.

'రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు'

భైంసాటౌన్: రాజకీయ లబ్ధి కోసం, గిరిజనులను తప్పుదోవ పట్టించేందుకే భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భైంసా మండలం వాలేగాంలో ఎస్టీ జనాభా లేకున్నా రోడ్డు మంజూరు చేశారని ఆరోపించడం సరికాదన్నారు. ఆ గ్రామంలో ఎస్టీలే ఎక్కువ ఉన్నారని.. సర్పంచ్ సైతం ఆ సామాజికవర్గానికి చెందినవారేనని అన్నారు. నిధులు దుర్వినియోగం చేసినట్లు నిరూపిస్తే తామే రాజీనామా చేస్తామని అన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్‌లు భీంనాయక్, బాపురావు, సాయినాథ్, మురళి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, సూర్యంరెడ్డి తదితరులున్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు అండ


భైంసాటౌన్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


బాసర మండలం బిద్రెల్లిలో నాయకుల ప్రచారం

భైంసాటౌన్: బీఆర్ఎస్‌కు సంక్షేమ పథకాలే అండ అని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీజేవైఎం యూత్ అధ్యక్షుడు రాథోడ్ సాయినాథ్, పుస్పూర్ సేవాలాల్ తండా వాసులు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా తెలంగాణ సంక్షేమ పథకాలు నిలిచాయని పేర్కొన్నారు.

సోన్:మండలంలోని జాఫ్రపూర్, న్యూవెల్మల్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. జరిగిన అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల బాధ్యులు ఆనంద్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, మోహినొద్దీన్, ప్రకాశ్‌రెడ్డి, సాయిరెడ్డి, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

సోన్ మండలం కూచన్‌పెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుంకరి పెద్దన్న కుమారుడు కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలో ఆయనకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం

సోన్ మండలంలోని సిద్దులకుంటలో బుధవారం పలువురు గురిడి కాపురెడ్డిలు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయనకు తీర్మానం అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, కృష్ణప్రసాద్‌రెడ్డి, భూమారెడ్డి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సారంగపూర్ మండలంలో..

సారంగపూర్: బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. మండలంలోని జామ్, ధని, సారంగాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మండల కేంద్రంలో గౌడ కులస్తులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు చర్చించారు.

కుంటాల: మండలంలోని లింబా(బి) గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు విఠల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని జెడ్పీటీసీ శారద అన్నారు. బుధవారం మండలంలోని మున్యాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

బాసర మండలంలో..

భైంసా: బాసర మండలం బిద్రెల్లి గ్రామంలో బుధవారం బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఆకాశ్, మల్లన్నయాదవ్ పాల్గొన్నారు.

పలువురి చేరిక

ఖానాపూర్: పట్టణంతోపాటు కడెం మండలానికి చెందిన పలువురు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

'బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం'


కుంటాల: సూర్యాపూర్‌లో ప్రచారం చేస్తున్న ముథోల్ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్

నర్సాపూర్(జి): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని గొల్లమాడలో బుధవారం ఉదయం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గొల్లమాడ సర్పంచ్ చెన్న మహేశ్, నందన్ సర్పంచ్ సురేశ్ బీజేపీలో చేరారు. రాజేశ్‌బాబు, వెంగళ్‌రావు, రమణారావు, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వర ఆలయంలో ముథోల్ బీజేపీ అభ్యర్థి పవార్ రామారావు పటేల్ పూజలు చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ గజ్జారాంయాదవ్, రాజేశ్ బాబు, రమేశ్, రవిపాండే, నారాయణరెడ్డి, వెంగళరావు, వైస్ ఎంపీపీ మౌనిక, నర్సయ్య పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని పార్డి(బి), బ్రహ్మేశ్వర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్డి(బి)లో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. రామారావ్ కుమారుడు సతీశ్ పటేల్, బి.గంగాశేఖర్, దత్తాత్రి, పోశెట్టి ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని సుంక్లిలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.

లోకేశ్వరం: రామారావ్ పటేల్‌ను గెలిపించాలని ఆయన కుమారుడు డాక్టర్ సతీశ్‌పవార్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం ప్రారంభించారు. లోకేశ్వరం శివాలయంలో పూజలనంతరం ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీటీసీలు జయసాగర్, జీవన్, సుమన్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలకు రక్షణ కల్పించాలి

ఖానాపూర్: రాజకీయంగా ఎదుర్కొలేకనే కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అనంతరం బీఆర్ఎస్ నేతలకు రక్షణ కల్పించాలని డిప్యూటీ తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. రామునాయక్, రాజేందర్, వెంకాగౌడ్, వాల్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం దారుణమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాయంలో మాట్లాడారు. రమేశ్‌రావ్, శ్రీనివాస్, శివయ్య, మల్లయ్య పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలకు రక్షణ కల్పించాలని దస్తురాబాద్ తహసీల్దార్ జకీర్‌కు ఎంపీపీ సింగరి కిషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఐలయ్యయాదవ్, శ్రీనివాస్, రాములు, శివయ్య, రమేశ్‌రావ్, గోపి, సుధాకర్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

'ఆరోపణలు సరికాదు'

భైంసారూరల్: 50 మంది ఓటర్లున్న మండలంలోని వాలేగాం గ్రామంలోని రంగరివాడకు రోడ్డు లేదని.. ఎమ్మెల్యే రోడ్డు మంజూరు చేస్తే భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు ఆరోపణలు చేయడం సరికాదని కాలనీవాసులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. 50 ఏళ్లుగా గుట్టల మధ్య ఉంటున్న రంగరివాడను ఎవరూ పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేకు విన్నవిస్తే వాలేగాం గ్రామం నుంచి రంగరివాడకు రోడ్డు మంజూరు చేశారని కాలనీవాసులు పేర్కొన్నారు.

క్షీరాభిషేకం

భైంసారూరల్: తమకు పెన్షన్లు ఇస్తున్నందుకు మండలంలోని కామోల్ గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులు బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, అమేందర్, ప్రతాప్‌సింగ్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే శిక్షణలో భాగంగా బుధవారం మండలంలోని ఉపాధ్యాయులకు రిసోర్సుపర్సన్ హరిప్రసాద్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్‌వర్మ, సీఆర్పీలు సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో ఈనెల 3న నిర్వహించే సీస్ పరీక్ష నిర్వహణపై బుధవారం ఎంఈవో సుభాశ్ ఒకరోజు శిక్షణ నిర్వహించారు. విధులు నిర్వర్తించే ఇన్విజిలేటర్లకు అంశాలపై అవగాహన కల్పించారు. నరేందర్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వేపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఫీల్డ్, ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో మైసాజీ ఎంపీడీవో సురేష్‌బాబు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎలగడప వీడీసీ కార్యవర్గం

కడెం: మండలంలోని ఎలగడప గ్రామాభివృద్ధి కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షుడిగా రాపర్తి గంగనర్సయ్య, సభ్యులుగా కట్కనపెల్లి శంకర్, రాపర్తి శ్రీనివాస్, ముప్పిడి నర్సయ్య, కోడారి గంగన్న ను ఎన్నుకున్నారు. భూమేశ్, శ్రీనివాస్, నారాయణ తదితరులు ఉన్నారు.

సభకు తరలిరావాలి

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డు పక్కన క్రషర్‌గ్రౌండ్‌లో గురువారం ఉదయం నిర్వహించే సభ కు ప్రజలు తరలిరవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొరిపెల్లి కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.